క్లుప్తంగా

పోడు పట్టాలు ఇవ్వాలి



ఎంపీడీఓ రమాదేవికి వినతిపత్రం ఇస్తున్న నాయకులు

కొణిజర్ల: మండలంలో సర్వే చేసిన పోడు భూములన్నింటికీ పట్టాలు ఇవ్వాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం అన్నారు. అనంతరం గిరిజన సంఘం నాయకులు శుక్రవారం ఎంపీడీఓ ఆర్.రమాదేవికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజనసంఘాలు, వామపక్షాల పోరాట ఫలితంగానే పోడు భూములకు పట్టాలు దక్కాయన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తేజావత్ కృష్ణకాంత్, బానోత్ రాందాస్, లకావత్ దేవేందర్, రమేష్ తదితరులు ఉన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

వేంసూరు: మండలంలోని కందుకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గోలి నితిన్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోలి చంద్రశేఖర్‌రెడ్డి రూ.25 వేల విలువ చేసే నోట్ పుస్తకాలు అందించారు. వీటిని శుక్రవారం పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో చింతలపూడి లయన్స్ క్లబ్ బాధ్యులు రాకేష్ ఖన్నా, అబ్బయ్య, మోహన్‌రావు, సర్పంచ్ నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పోచవరం ప్రాథమిక పాఠశాలలో..

కల్లూరు రూరల్: పోచవరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు మధిర మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు రూ.50 వేలు విలువ చేసే బట్టలు, నోట్‌బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు అందించారు. వీటిని జెడ్పీటీసీ సభ్యుడు అజయ్‌కుమార్ విద్యార్థులకు అందించారు. కార్యక్రమంలో వెంకటనర్సయ్య, కుమారులు విజయ్, నాగవేణి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో తహసీల్దార్‌కు గాయాలు



పల్టీ కొట్టిన తహసీల్దార్ కారు

మధిర: మండలంలోని సిరిపురం సమీపాన శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో వైరా తహసీల్దార్ జగదీష్, కారు డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. జీఓలు 58, 59 దరఖాస్తుల పరిశీలన కోసం ఆయనకు మధిర మండలం బాధ్యతలు కేటాయించారు. ఈమేరకు డ్రైవర్‌తో కలిసి కారులో వచ్చిన ఆయన శుక్రవారం రాత్రి తిరిగి వెళ్తుండగా సిరిపురం సమీపంలోని వెంకటాపురం క్రాస్ వద్ద ఎదురుగా వచ్చిన మోటార్ సైకిల్‌ను తప్పించే క్రమంలో కారు పక్కకు దూసుకెళ్లి పల్టీ కొట్టింది. ఈఘటనలో తహసీల్దార్ జగదీష్‌తో పాటు డ్రైవర్ స్వల్పగాయాలతో బయటపడ్డారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి

కల్లూరు: గుండె పోటుతో గ్రీన్ ఫీల్డ్ హైవే పనులకు సంబంధించిన జేసీబీ ఆపరేటర్ మృతి చెందిన సంఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. ఏపీలోని గుంటూరు జిల్లా కొల్లిపార గ్రామానికి చెందిన కారుమంచి శ్రీను (38) కల్లూరు మండలంలో గ్రీన్ ఫీల్డ్ హైవేకు సంబంధించి జేసీబీ ఆపరేటర్‌గా పని చేస్తున్నాడు. ఎస్ఎస్‌పీలో రూమ్‌లో ఉంటున్నాడు. శుక్రవారం ఉదయం గుండెపోటు రావడంతో స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తెచ్చేలోపే మృతి చెందాడు. మృతుడికి భార్య భారతమ్మ, కుమారుడు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యులు శ్రీను మృతదేహాన్ని స్వగ్రామం కొల్లిపార తీసుకెళ్లారు.

విద్యాభారతి విద్యార్థుల ప్రతిభ

సత్తుపల్లి: ఇంటర్ మీడియట్ బోర్డు ప్రకటించిన అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్ష ఫలితాల్లో సత్తుపల్లి విద్యాభారతి విద్యార్థులు ప్రతిభ చూపినట్లు కళాశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డి తెలిపారు. ఎంపీసీ విభాగంలో జి.భరద్వాజ్, కె.హేమచంద్ర బాలాజీ 466/470 మార్కులు, ఎండీ సమ్రిన్ మోహక్ 465/470 మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరిని కళాశాల ప్రిన్సిపాల్ లింగారెడ్డి, డైరెక్టర్ సత్యనారాయణ, అధ్యాపకులు అభినందించారు.

ఎంపీడీఓ కార్యాలయం ఎదుట.. గ్రామస్తుల నిరసన

ఏన్కూరు: గ్రామంలో అధ్వానంగా ఉన్న రోడ్లను బాగుచేయాలని తూతకలింగన్నపేట గ్రామస్తులు మండల పరిషత్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ బయ్యారపు అశోక్‌కు అందించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సమస్యలను వివరిస్తూ.. మా గ్రామంలో బండారు వారి బజారు బురదమయం ఉందని, వర్షాకాలం వచ్చిందంటే రోడ్లపై నడవాలంటే నరకయాతన పడాల్సి వస్తుందన్నారు. దోమలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ఈ నిరసనలో తూతకలింగన్నపేట గ్రామస్తులు పాల్గొన్నారు.

సరస్వతీ నిలయాల్లో సమస్యల తిష్ట..

- ఐదేళ్ల నుంచి అసంపూర్తిగానే తరగతి గదులు
- టాయిలెట్లులేక విద్యార్థులు ఇక్కట్లు
- నత్తనడకన 'మన ఊరు – మన బడి'



బాణాపురం జెడ్పీ పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులు



ముదిగొండలో జెడ్పీఉన్నత పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్లు

ముదిగొండ: ప్రతి పల్లె అభివృద్ధి చెందాలంటే, విద్యా, వైద్యంతో ముడిపడి ఉంది. పేద, మధ్య తరగతి ప్రజలు ప్రభుత్వం పథకాలపై ఆధారపడి ఉన్నారు. సమస్యలు పరిష్కరించే విధంగా ప్రభుత్వం, పాలకులు చూడాల్సిన బాధ్యత నెలకొని ఉంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మన ఊరు – మన బడి కార్యక్రమంలో ఈ సారైన మొదటి దశలో సమస్యలు పరిష్కారం చూపాలని విద్యార్థులు వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

మండలంలో 53 పాఠశాలలు

ముదిగొండ మండలంలోని మొత్తం జెడ్పీ ఉన్నత పాఠశాలలు, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు అన్ని కలిపి 53 పాఠశాలలున్నాయి. వాటిల్లో 4,541 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. మన ఊరు –మన బడి ప్రోగ్రాంలో మొదటి దశలో 18 పాఠశాలలు ఎంపికయ్యాయి. ప్రతి పాఠశాలలో 20 మంది విద్యార్థులకు ఒక మూత్రశాల, ఒక ఆఫీస్‌రూం, ఒక స్టాఫ్‌రూం మినహా, 6నుంచి 10 తరగతులకు పది గదులుండాలి. పాఠశాలలకు ప్రహరీ ఉండాలి. మంచి నీటి సౌకర్యం, విద్యుత్, ల్యాబ్, కంప్యూటర్ గదులు కలిగి ఉండాలి. ఇవన్నీ కనీస మౌలిక వసతుల కల్పనకు ప్రధానమైన అంశాలు. ఈ సారైనా మన ఊరు – మన బడి పథకంలో సమస్యలు పరిష్కారమైయ్యేనా అని సందిగ్ధంలో ఉన్నారు.

అరకొరగానే సౌకర్యాలు..

ముదిగొండ మండలంలో ఆయా పాఠశాలలకు బాలురు, బాలికలకు, సాధారణ మూత్రశాలలు 42 మాత్రమే ఉన్నాయి. వాటిలో 37 టాయిలెట్స్ మరమ్మతులకు నోచుకోవడం లేదు. మండలంలోని బాణాపురం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు పలు సమస్యలను ఎదుర్కొంటున్నారు. మొత్తం పాఠశాలలో 212మంది విద్యార్థులున్నారు. పది సెక్షన్లకు 8 రూములు మాత్రమే ఉన్నాయి. ఇంకా నాలుగు గదులు అవసరముంది. ల్యాబ్‌కు, స్టాఫ్‌రూం, హెచ్ఎంరూం అవసరముంది. దీంతో అరకొర వసతులతో విద్యార్థులు చదువులు సాగిస్తున్నారు. కమలాపురం జెడ్పీఉన్నత పాఠశాల ఆవరణ స్థలం లోతట్టులో ఉండడంతో వర్షాకాలంలో మోకాళ్ల లోతు నిలబడి ఉంటున్నాయి. భారీ వర్షాలకు పాఠశాలకు సెలవు ప్రకటించినట్లే. పాఠశాలలో గదులన్నీ పూర్తిస్థాయిలో శిథిలావస్థలో ఉన్నాయి. ఎప్పుడు కూలుతుందోనని విద్యార్థులు భయభ్రాంతులకు గురౌతున్నారు.

బాణాపురం జెడ్పీఉన్నత పాఠశాలలో ఐదేళ్ల క్రితం నాలుగు అదనపు తరగతి గదులు మంజూరు కాగా, అవి ఇంత వరకు పూర్తి కాలేదు. దీంతో విద్యార్థులు ఆరు బయట చదువులు కొనసాగిస్తున్నారు. ముదిగొండ, వల్లబి, న్యూలక్ష్మీపురం, చిరుమర్రి, మాదాపురం పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణం నత్తనడకన నడుస్తున్నాయి. వనంవారి కిష్టాపురంలోని ముత్తారం జెడ్పీఉన్నత పాఠశాలలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. మూత్ర శాలలకు బాలురు ఆరు బయటకు వెళుతున్నారు. బాలికలు ఇళ్లకు వెళ్లి వస్తున్నారు. మధ్యాహ్న భోజన సమయంలో భోజనం ప్లేట్లు, చేతులు శుభ్ర పరుచుకోవడానికి పాఠశాల నుంచి రోడ్డు మీదకు వెళ్లావలసి వస్తుందని విద్యార్థులు వాపోతున్నారు. వంట గదులు లేక ఆరుబయటనే వంటలు తయారు చేస్తున్నారు. ఇంటి వద్ద నుంచి మంచినీటి బాటిళ్లు తీసుకెళుతున్నారు. ఈ సారైనా ఈ ప్రణాళికలో సమస్యలు పరిష్కరించాలని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరుతున్నారు.

ఇంకా పూర్తి కాలేదు..



పాఠశాలలో ఉన్న మూత్ర శాలలు సరిగా పనిచేయక, ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది. ఉన్న వాటిలో నీటి సౌకర్యం లేదు. విద్యార్థులంతా ఆరు బయటకు వెళ్లాల్సి వస్తోంది. పాత మూత్ర శాలలకు మరమ్మతులు చేయించాలి, నిర్మాణంలో ఉన్నది త్వరగా పూర్తి చేయాలి.

– ఆర్ ప్రేమ్‌చంద్, పదో తరగతి విద్యార్థి, ముదిగొండ

ప్రణాళికలో నివేదిస్తాం..



మన ఊరు–మన బడి ప్రణాళికలో పాఠశాలలో నెలకొన్న సమస్యలను క్రోడీకరించి నివేదికను తయారు చేసి జిల్లా ఉన్నతాధికారులకు సమర్పిస్తాం. మొదటి విడతలో 18 పాఠశాలలకు, 2పాఠశాలల్లో పూర్తి చేసి ప్రారంభించుకున్నాం. మిగతా 16పూర్తి కావలసి ఉంది. అసంపూర్తిగా ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారుల దృష్టికి తీసుకెళ్తాం.

– ఇందిరాజ్యోతి, ఇన్‌చార్జ్ ఎంఈఓ, ముదిగొండ

అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బోనకల్: సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న జెడ్పీచైర్మన్ కమల్‌రాజ్

బోనకల్: అభివృద్ధి, సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజు అన్నారు. మండలంలోని బ్రాహ్మణపల్లి, నారాయణపురం గ్రామాల్లో రూ.20 లక్షలతో నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బందం శ్రీనివాసరావు, ఎంపీపీ సౌభాగ్యం, ఎంపీడీఓ వేణుమాదవ్, సర్పంచ్‌లు రవీందర్, రైతుబంధు కన్వీనర్ ప్రసాద్, బానోతు కొండ, కంచర్ల బాబు, సుధాకర్ పాల్గొన్నారు.

సీసీ రోడ్డుకు శంకుస్థాపన..

ఎర్రుపాలెం: మండలంలోని మీనవోలు గ్రామంలో రూ.10 లక్షల సీఎఫ్‌డీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు మధిర వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, ఎంపీపీ దేవరకొండ శిరీష శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వేమిరెడ్డి అనురాధ, ఎంపీటీసీలు కుడుముల మల్లికార్జున్‌రెడ్డి, సూరనేని రామకోటేశ్వరరావు, సగ్గుర్తి కిషోర్ బాబు, సొసైటీ చైర్మన్ కుడుముల మధుసూధన్‌రెడ్డి, రైతు బంధు సమితి జిల్లా కమిటీ సభ్యురాలు రామిశెట్టి సుజాత, బీఆర్ఎస్ మండల కమిటీ ప్రధాన కార్యదర్శి యన్నం శ్రీనివాసరెడ్డి, నాయకులు తోట శ్రీనివాసరావు, రామిశెట్టి రామకృష్ణ, షేక్ హుస్సేన్, రామిశెట్టి స్టాలిన్, దేవరకొండ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

రూ.లక్ష రుణమాఫీ చేయాలి



వైరారూరల్: మాట్లాడుతున్న బొంతు రాంబాబు

వైరారూరల్/తల్లాడ: రైతులు వివిధ బ్యాంకుల నుంచి తీసుకున్న రూ.లక్ష వ్యవసాయ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రుణమాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మాదినేని రమేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు పేర్కొన్నారు. వైరా మండలంలోని రెబ్బవరం గ్రామంలో వనమా చిన్న సత్యనారాయణ అధ్యక్షతన, తల్లాడ మండలంలోని కల్యాణపు కృష్ణయ్య అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన రైతు సంఘం సమావేశాల్లో వారు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం రూ.లక్ష రుణాలు మాఫీ చేస్తానని ప్రకటించి ఇప్పటివరకు కనీసం రూ.35 వేలు కూడా మాఫీ చేయలేదన్నారు. రైతులకు బ్యాంకు వడ్డీలు భారంగా మారిన నేపథ్యాన తక్షణమే రుణమాఫీ చేయడంతో పాటు ఏప్రిల్‌లో కురిసిన వర్షాలకు పంట నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందించాలని, ధరణి పోర్టల్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై రైతు సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 10న వైరా, తల్లాడ మండలాల్లోని తహసీల్ ఎదుట చేపట్టే ధర్నాను రైతులందరూ విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో కిలారు శ్రీనివాసరావు, బాణాల శ్రీనివాసరావు, శీలం వెంకటరెడ్డి, కృష్ణమాచారీ, సామినేని బాబురావు, నర్వనేని చిన్న సత్యనారాయణ, వెంకటేశ్వరరెడ్డి, విష్ణువర్ధన్‌రెడ్డి, చంద్ర ప్రసాద్, వెంపటి రాజా, సత్యం, గట్టమ్మ, మజీద్, శీలం సత్యనారాయణరెడ్డి, శీలం ఫకీరమ్మ, అయినాల రామలింగేశ్వరరావు, సైదులు, ఆనందరావు, కృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ వేడుకలు



సత్తుపల్లిరూరల్: ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు

సత్తుపల్లిరూరల్/తల్లాడ/బోనకల్: ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడులను శుక్రవారం మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్తుపల్లిలోని ఇన్‌చార్జ్ అశోక్, తల్లాడలోని తెలగవరం గ్రామంలో ఎమ్మెస్పీ జిల్లా కోఆర్డినేటర్ ఏపూరి వెంకటేశ్వరరావు, బోనకల్‌లోని జానకీపురం గ్రామంలో మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ కోట హనుమంతురావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం ఈ ఉద్యమం అలుపెరగని పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు, లక్ష్మణ్, ముత్తారావు, అర్జున్, రాఘవ, ప్రవీణ్, కృష్ణారావు, చిలకా నాగరాజు, ముత్తయ్య, పుల్లయ్య, కిరణ్, కరుణాకర్, నరేష్, ఆనంద్, స్వామి పాల్గొన్నారు.

మంద కృష్ణ జన్మదిన వేడుకలు..

కొణిజర్ల/కల్లూరు: ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందా కృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను శుక్రవారం మండలాల్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొణిజర్ల, కల్లూరు మండలాల్లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం కొణిజర్లలో ఖమ్మం జిల్లా నాయకుడు పగిడికత్తుల వీదయ్య, సీనియర్ నాయకుడు గొడ్డుగొర్ల నాగయ్యలు ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పెద్ద నాగయ్య, చిన్న నాగయ్య, శ్రీను, సీతారాములు, వెంకటేశ్వర్లు, అశోక్, నరసింహారావు, ముత్తయ్య, పిచ్చమ్మ, తేళ్లూరి యాదగిరి, నల్లగట్ల కోటేశ్వరరావు, బొక్కా వెంకటేశ్వరరావు, పరిగడపు రాము, ఖమ్మంపాటి పుల్లారావు, ఖమ్మంపాటి వెంకటేశ్వర్లు, సురేష్, నల్లగట్ల వేణు, నవీన్, సుందర్‌రావు, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పు ప్రసాద్, నాగేశ్వరరావు, అనీల్, రాంబాబు పాల్గొన్నారు.

మంత్రి మల్లారెడ్డిని కలిసిన ఎమ్మెల్యే సండ్ర



మంత్రి మల్లారెడ్డితో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, బీఆర్ఎస్ నాయకులు

కల్లూరురూరల్: మంత్రి మల్లారెడ్డిని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య శుక్రవారం హైదరాబాద్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాలెపు రామారావు, మార్కుట్ కమిటి వైస్ చైర్మన్ వెంకటేశ్వరరావు, సర్పంచ్ ప్రసాద్, మోహన్‌రావు, జమలయ్య పాల్గొన్నారు.

కూనంనేని అరెస్ట్‌కు నిరసనగా రాస్తారోకో..



మధిర: ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

మధిర/కొణిజర్ల/బోనకల్: సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావును వరంగల్‌లో పోలీసులు అరెస్ట్ చేయడాన్ని నిరశిస్తూ కొణిజర్లలో, బోనకల్‌లోని వైరా–మధిర ప్రధాన రహదారిపై, మధిరలోని ఆర్‌వీ కాంప్లెక్స్ వద్ద సీపీఐ కార్యకర్తలు శుక్రవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా నాయకుడు యర్రా బాబు, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు మండడపు రాణి, సీపీఐ నాయకుడు బెజవాడ రవిబాబు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకులను అణిచివేసి మత తత్వాన్ని ప్రజలపై రుద్ది పబ్బం గడుపుకుంటుందన్నారు. ఈ కార్యక్రమాలల్లో సీపీఐ నాయకులు గొడ్డుగొర్ల శ్రీనివాసరావు, పుట్టా సత్యనారాయణ, చింతల ఆదిరెడ్డి, తుప్పతి రాముడు, జి.రాంబాబు, బండారు వెంకన్న, దేరంగుల లక్ష్మయ్య, కాలవ్వకట్ల ప్రసాద్, సీపీఐ మండల కార్యదర్శి ఆనందరావు, పారుపల్లి నరసింహారావు, ఏలూరి పూర్ణచంద్, గుడిద కృష్ణ, మరీదు ఈశ్వరమ్మ, ఆనందరావు, చరణ్, కొండలరావు, లక్ష్మణ్, శేషగిరి, వెంకటేశ్వరరావు, రామానుజం, బ్రహ్మం, శ్రీను పాల్గొన్నారు.

కూనంనేని అరెస్ట్ సరికాదు..

సత్తుపల్లిరూరల్: కూనంనేని అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నామని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు దండు ఆదినారాయణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కి పడుతుందని.. అరెస్ట్ చేసిన సాంబశివరావును వెంటనే విడుదల చేయాలని కోరారు.

సీపీఎం టౌన్ సెక్రటరీగా బసవయ్య ఎన్నిక



బసవయ్య

ఎర్రుపాలెం: మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శుక్రవారం ఆ పార్టీ గ్రామ కార్యదర్శి దివ్వెల వీరయ్య ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో గ్రామానికి చెందిన దూదిగం బసవయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బసవయ్య మాట్లాడుతూ.. పార్టీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సగ్గుర్తి సంజీవరావు, గొల్లపూడి కోటేశ్వరరావు, దేవరకొండ రామకృష్ణ, కోటి సుబ్బారెడ్డి, నక్కా పుల్లారావు, ఆకుల రవి, తదితరులు ఉన్నారు.

ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా చందూనాయక్



చందూనాయక్

కారేపల్లి: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కారేపల్లికి చెందిన భూక్యా చందూనాయక్‌ను శుక్రవారం నియమించారు. దీనికి సంబంధించి నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు చీమ శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా బాధ్యతలు అప్పగించిన పలువురికి చందూనాయక్ ధన్యవాదాలు తెలిపారు.

దినసరి కూలీలతో పారిశుద్ధ్య పనులు

కల్లూరురూరల్: గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులు సమ్మె చేస్తుండటంతో ప్రత్యామ్నాయంగా తాత్కలిక సిబ్బందిని ఏర్పాటు చేసుకున్నట్లు ఎంపీఓ వీరస్వామి తెలిపారు. ఈ మేరకు పారిశుద్ధ్య పనులు చేపట్టారు. వర్షాకాలం అయినందున ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.

పొగొట్టుకున్న ఫోన్ అప్పగింత

ఏన్కూరు: సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోయిన ఫోన్‌ను స్థానిక పోలీసులు కనుగొన్నారు. ఏన్కూరు గ్రామానికి చెందిన బింగి నర్సింహారావు జూన్ 26న తన ఫోన్‌ను పోగొట్టుకున్నాడు. ఈ విషయమై స్థానిక పోలీస్‌స్టేషన్ చేసిన ఫిర్యాదు మేరకు ఎస్సై బాదావత్ రవి సీఈఐఆర్ పోర్టల్ ద్వారా కనుగొని బాధితుడికి అందించారు. కార్యక్రమంలో కానిస్టేబుల్స్ రమేష్, అంగోతు శ్రీను, శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

గిద్దెవారిగూడెంలో మట్టిదందా



మంగమ్మకుంట చెరువులో జేసీబీతో మట్టితోలకాలు చేపడుతున్న దృశ్యం

కారేపల్లి: మండలంలోని గిద్దెవారిగూడెం గ్రామం శ్మశానవాటిక సమీపంలో ఉన్న మంగమ్మకుంట చెరువులో కొంతమంది మట్టి వ్యాపారులు శుక్రవారం జేసీబీతో అక్రమంగా తవ్వకాలు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఆర్ఐ నరసింహారావు, రెవెన్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని జేసీబీని పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదిలా ఉండగా.. కామేపల్లి మండలం తాళ్లగూడెం గ్రామానికి చెందిన ఓ వ్యాపారి తన జేసీబీతో అక్రమంగా చెరువులలో మట్టి తోలకాలు చేపట్టి సొమ్ము చేసుకుంటున్నాడని, అక్రమ మట్టిదందాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి



వైరా: టైర్లలో నీరు పారబోస్తున్న మున్సిపల్ చైర్మన్ జైపాల్, తదితరులు

వైరా: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ అన్నారు. వైరా మున్సిపాలిటీలో శుక్రవారం 20వ వార్డులో నిర్వహించిన డ్రైడే పనులను ఆయన పర్యవేక్షించారు. వాడి పడేసిన టైర్లలో, నీళ్ల డ్రమ్ములలో నీటిని తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, 20వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీబాయి, శానిటరీ ఇన్స్‌పెక్టర్ సైదులు, వార్డు జవాన్‌లు మురళి, బాషా, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

దెందుకూరులో ఫ్రైడే.. డ్రైడే

మధిర: దెందుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఫ్రైడే.. డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. పారా మెడికల్ సిబ్బంది ఇంటింటికీ తిరిగి దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పారిశుద్ధ్యం గురించి వివరించారు. గాబుల్లో, టైర్లలో, కొబ్బరి బోండాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పద్మావతి, గోవింద్, సుబ్బలక్ష్మి, కౌసల్య, లంకా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

ముదిగొండ: మండలంలోని వెంకటాపురం, ముదిగొండ గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను శుక్రవారం ఎంపీడీఓ శ్రీనివాసరావు పరిశీలించారు. వనంవారికిష్టాపురం, కమలాపురం గ్రామాల్లో చేపడుతున్న పారిశుద్ధ్య పనులను ఎంపీఓ సూర్యనారాయణలు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

జీపీ కార్మికులను పర్మినెంట్ చేయాలి

కొనసాగుతున్న జీపీ కార్మికుల నిరసన దీక్ష



కల్లూరు: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



ముదిగొండ: సంఘీభావం తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు



కారేపల్లిలో ఎంపీడీఓ కార్యాలయం ఎదుట..

సత్తుపల్లిరూరల్: గ్రామ పంచాయతీ కార్మికులందరినీ పర్మినెంట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య జిల్లా నాయకుడు శరత్ అన్నారు. సత్తుపల్లోని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద జీపీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా జిల్లా నాయకుడు గంటా శ్రీను, నాయకులు నారాయణ, జీపీ కార్మికులు చెన్నారావు, రమేష్, సర్వేశ్వరరావు, శంకర్, ప్రసాద్ రెడ్డి, నిలమ్మ, ప్రసాద్ పాల్గొన్నారు.

కల్లూరు: సమస్యల పరిష్కారం కోరుతూ కల్లూరులో చేపట్టిన కార్మికుల సమ్మెలో పంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు మాగంటి రాజశేఖర్, ఊడల కృష్ణ, సయ్యద్ వజీర్‌మియా, చింతపల్లి శ్రీను, మల్లేష్, శేషగిరిరావు, కె.సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: పంచాయతీ సమస్యలు పరిష్కరించాలని చేపట్టిన సమ్మెకు సీపీఎం, సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకులు శుక్రవారం సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు రమేష్, నాయకులు సత్యనారాయణరెడ్డి, వెంకటనరసయ్య, శ్రీనివాసరావు, మస్తాన్, హరి, రామకృష్ణ, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

ఎర్రుపాలెం: సమస్యలు పరిష్కారం కోరుతూ.. మండల పరిషత్ కార్యాలయం ఎదుట జీపీ కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మండల కమిటీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడారు. సంఘీభావం తెలిపిన వారిలో డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ మెంబర్ ప్రతాపరెడ్డి, నాయకులు నరసింహారావు, శ్రీనివాసరెడ్డి, రంగారావు, రాజీవ్ గాంధీ, శ్రీనివాసరావు, పిచ్చిరెడ్డి, శ్రీను, రాజేష్, వెంకటనారాయణ, మోహన్‌రావు, బాబురావు, జనార్ధన్, అనీల్ కుమార్, నర్సిరెడ్డి, నాగబాబు తదితరులు ఉన్నారు.

ముదిగొండ: కార్మికులక ఉద్యోగ భద్రత కల్పించి విధుల్లోకి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ అన్నారు. శుక్రవారం ముదిగొండలో చేపట్టిన దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నాగేశ్వరరావు, ఉపేందర్‌రావు, రామారావు, రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బోనకల్: మండల పరిషత్ కార్యాలయంలో రెండో రోజు కొనసాగుతున్న పంచాయతీ కార్మికుల సమ్మెకు సీపీఐ జిల్లా కమిటీ సభ్యుడు తోట రామాంజనేయులు సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మిక సంఘం మండల కార్యదర్శి రమేష్, లింగమూర్తి, సురేష్, రంగారావు, నాగేశ్వరరావు, దస్తగిరి, శ్రీను, సాంబశివరావు, నాగరాజు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

చింతకాని: పంచాయతీ కార్మికులకు కనీస వేతన విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక జేఏసీ రాష్ట్ర చైర్మన్ పాలడుగు భాస్కర్ తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ మండల పరిషత్ కార్యాలయం ఎదుట కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెకు ఆయన సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు నర్సింహారావు, గోపాలరావు, మండల కన్వీనర్ రమణ, ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొణిజర్ల: కొణిజర్లలో చేపట్టిన జీపీ కార్మికుల సమ్మెకు శుక్రవారం సీపీఐ జిల్లా నాయకుడు యర్రా బాబు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకుడు షేక్ ఖాసీం లు సంఘీభావం ప్రకటించి ప్రభుత్వం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

ఏన్కూరు: స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదుట గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం రెండో రోజు కొనసాగింది. ఈ సమ్మెలో సీపీఐ, సీపీఎం నాయకులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొని సంఘీభావం తెలిపారు.

కారేపల్లి: కారేపల్లి ఎంపీడీఓ కార్యాలయం ఎదుట చేపట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె శుక్రవారం రెండోరోజుకు చేరుకుంది. ఈ కార్యక్రమానికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, సీఐటీయూ మండల కన్వీనర్ నరేంద్రలు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తలారి దేవప్రకాశ్, ఎస్‌కే బందేలి, నాగేశ్వరరావు, హుస్సేన్, అజ్మీర హేమ్‌చంద్, వజ్జా భాస్కర్, శ్రీనివాసర్, యాదగిరి, ఆదెర్ల గౌతమ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.